# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించాలిః ఎస్పీ

**సూర్యాపేట, జూన్ 28 మనం ప్రతినిధిః** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రార్థన సమయంలో ఏలాంటి అవాంఛానీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ...... ముస్లీం పెద్దల పండుగగా పిలుచుకునే బక్రీద్‌ను మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పూర్వికుల స్మమరించుకుంటారు. నమాజ్ సమయంలో ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సిబ్బంది పాల్గోన్నారు.






మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం | 29 | జూన్ | 2023 | పేజీలు : 6


# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి కేటీఆర్

**తిరుమలగిరి జూన్ 28 మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మున్సిపల్ ఐటి శాఖ మంత్రి కేటిఆర్ నేడు మున్సిపల్ కేంద్రంలో రూ. 20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేయనున్నారు. స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తుంగతుర్తి ప్రగతి నివేధిక సభ సందర్భంగా రూ. 5 కోట్లతో నూతన మున్సిపాలిటీ భవన నిర్మాణం, రూ. 3 కోట్లతో టౌన్ హాల్, రూ. 3 కోట్లతో సిసిరోడ్లు, 3కోట్లతో డ్రైనేజీ, 2 కోట్లతో డంపింగ్ యార్డ్, ఒక కోటితో సమీకృత మార్కెట్, ఒక కోటితో వైకుంఠ దామం వంటి నిర్మాణాలకు శంకు స్థాపన చేయనున్నారు. మంత్రి రాక సందర్భంగా సభకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే చేయడం జరిగింది. పట్టణంలో ఇరువైపులా గాలాబి జెండా, కటౌట్‌లతో మంత్రులు కేటిఆర్, జగదీష్‌రెడ్డిలకు స్వాగతం పలుగుతూ ప్లేక్సీలు దర్శనం ఇస్తున్నాయి. నియోజకవర్గ సభకు పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుండి సూమారు 50 వేలమందిని తీసుకురావాడానికి ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బాధ్యతను అప్పగించారు. 4వేల మందితో కోలాటం, డప్పు డోలు వాయిద్య కళాకారులు మంత్రులకు స్వాగతం పలుకనున్నారు. సభాప్రాంగణంలో ప్రజలు ఆశీనులు కావాడానికి కుర్చీలను, విశాల మైన స్థలంలో ఏర్పాటు చేశారు. ముఖ్య నాయకులు అధికారులు కుర్చోడానికి ప్రత్యేక గాలరీని ఏర్పాటు చేయడం జరిగింది. సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాదరి నేడు మండల పరిధిలో నిర్వహించే తుంగతుర్తి ప్రగతి నివేదిక సభ ఏర్పాట్లను బుధవారం జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కూమార్ పరిశీలించారు. సభకు భారీ ఎత్తున జనసమీకరణ జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అదేవిధంగా శాంతి భద్రతలను అదుపులో ఉంచేందుకు పోలీసులను భారీగా మోహరిస్తున్నట్లు తెలుస్తుంది. దీనిలో భాగంగా ఇద్దరు డీఎస్పీలు, ఆరుగురు సిఐలు, ఇరువై మంది ఎస్సైలతో పాటు, 200 మందికిపైగా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడిస్తున్నారు.



# పాత నేరస్తులపై నిరంతరం నిఘా ఉంటుంది : డీఎస్పీ

**సూర్యాపేట టౌన్ జూన్ 28 మనం న్యూస్ః**
అసాంఘిక కార్యకలాపాలపై, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని డీఎస్పీ నాగభూషణం అన్నారు. బుధవారం తెల్లవారుజామున మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు సుందరయ్య నగర్‌లో పట్టణ సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..... ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. స్థానికంగా ప్రజలు ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతమైన వాతవరణంలో ఉండాలని, నేరాల నివారణ చర్యలలో భాగంగా స్థానిక ప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా కూడళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్, ఈ మెయిల్స్ కు స్పందించవద్దని, ఏ బ్యాంక్ సిబ్బంది ఐన కార్డు నెంబర్, పిన్, ఓటిపి వంటి వివరాలను వారు అడుగరని, అలా అడిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. అంతేకాకుండా వాహానానికి సంబంధించి కాగితాలను తప్పకుండా సరిగా ఉండేలా చూసుకోవాలని..



# గ్రూప్ 4 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**సూర్యాపేట జూన్ 28 మనం ప్రతినిధిః** జూలై 1 న నిర్వహించే గ్రూప్ 4 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జ్ డిఆర్ఓ రాజేంద్ర కూమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యలయంలో చీఫ్‌సూపరిండెంట్‌లు, రూట్ ఆఫీసర్లు, లైజనింగ్, పోలీస్ అధికారులతో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జిల్లా వ్యాప్తంగా 97 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశామని, 22 రూట్లుగా విభజించామని, ఈ పరీక్షకు 30315 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు పేర్కోన్నారు. ఉదయం 10 నుండి 12:30 వరకు, మద్యాహ్నం 2:30 నుండి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, డీఎస్పీ నాగభూషణం, డీఈఓ ఆశోక్, టిఎస్‌పిఎస్‌సి అధికారి చైతన్య, ఆర్డీఓ కిషోర్‌కూమార్, తదితరులు పాల్గోన్నారు.










# ప్రేమానురాగాలు ప్రతీక బక్రీద్ పండుగ

.. త్యాగానికి గుర్తుగా చేసుకునే పండుగ
.. ముస్తాబైన మసీదులు, ఈద్గాలు
.. పట్టణాల్లో,గ్రామాల్లో నెలకొన్న సందడి

**నల్గొండ, జూన్ 28 (మనం ప్రతినిధి ):** ముస్లిం సమాజం జరుపుకునే పండుగల లో రెండో పెద్ద పండుగ ఈదుజ్జుహ అంటే బక్రీద్ పండుగ . ఇస్లామిక్ క్యాలండర్ లో 12 వ నెల ఐన జిల్ హిజజ్జా 10 వ తేదీన ఈ పండుగ జరుపు కుంటారు. ఈ పండుగ త్యాగానికి ప్రతతీక . దైవ ప్రవక్త ఇబ్రాహీం( అలై సలాం) ను దేవుడు అనేక సందర్భాలలో కఠిన పరీక్షలకు గురిచేస్తాడు. ప్రవక్త ఇబ్రాహీం( అ) దేవుడు పెట్టిన అనేక పరీక్షలలో సహనం తో మెలుగుతారు. ఏకేశ్వరోపాసన కారణంగా ప్రవక్త ఇబ్రాహీం చిన్నతనంలో ఇంటినుంచి ,యవ్వనంలో దేశం నుండి బహిష్కరించబడి , అనేక కష్టాలను ఎదుర్కుంటారు . దేవుని ఆదేశం ప్రకారం చివరికి తన ఏకైక కుమారుడు ఇస్మాయిల్ ను దైవ ప్రసన్న కొరకు బిలి ఇవ్వడానికి కూడా సిద్ధ పడతారు ప్రవక్త ఇబ్రాహీం . ఈ ఆచరణ దైవానికి చాలా నచ్చి బలి ఇచ్చే కొడుకు స్థానం లో దేవుడు మేకపోతు ను ప్రవేశ పెడతాడు. ఈ విధంగా మేక ఖుర్బాని అవుతుంది. ఈ విధంగా ప్రవక్త ఇబ్రాహీం దేవుని కొరకు అనేక త్యాగాలు చేసి దైవానికి ప్రీతి పాత్రుడవుతారు . అప్పటి నుండి దేవుడు ప్రతి ప్రవక్త సమాజానికి ఖుర్బాని ఇచ్చే సంప్రదాయాన్ని తప్పనిసరి చేశాడు. చివరి దైన ప్రవక్త ముహమ్మద్ (స) సమాజం ముస్లిం లపై కూడా ఖుర్బాని ఇవ్వడం తప్పనిసరి. ఈ జిల్ హిజ్జ మాసం లో స్థోమత ఉన్న ముస్లిం లు మక్కా నగరం లో ని ప్రవక్త ఇబ్రాహీం ( అ ) చే నిర్మించ బడిన పవిత్ర కాబా గృహన్ని సందర్శించి హజ్ కార్యాన్ని నెరవేరుస్తారు. వారు పండుగ నాడు అచట ఖుర్బాని సమర్పిస్తారు. ప్రపంచ నలు వైపు ల నుండి మస్లింలు అచట చేరి హజ్ కార్యాన్ని నెరవేరుస్తారు. బక్రీద్ పండుగ నాడు ముస్లింలు



తమ ప్రాంతం లోని సామూహిక ప్రార్థనా స్థలం ఐన ఈద్గా కు వెళ్ళి నమజ్ ప్రార్థన చేసి ఈద్ ముబారక్ అని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేస్తారు. ఈద్గా నుండి తిరిగి వచ్చి ఖుర్బానీ ఇస్తారు .ఈ ఖుర్బాని మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం పేదలకు పంచుతారు .రెండో భాగం బంధువులకు మరియు స్నేహితులకు పంచుతారు . మూడో భాగం తామె తింటారు .

# ఆపదలో ఉన్న జర్నలిస్టులకు యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుంది

**కోదాడ, జూన్ 28 (మనం న్యూస్) :** ఆపద లో ఉన్న జర్నలిస్టులను ఆదుకుంటామని ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు.బుధవారం చిలుకూరు మండలం చెన్నారిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్టు సైదులు తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంని పట్టణంలోని మెట్రో ఫ్యాషన్ షాప్ వద్ద అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ప్రతి ఒక్క జర్నలిస్టు ఎటువంటి జీతాలు లేకుండా విలేకరి వృత్తిని ఎంచుకొని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజానికి సేవ చేస్తున్నారని తెలిపారు.నిరుపేద జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పూర్ణచంద్రరావు,శ్రీకాంత్,శేఖర్,లక్ష్మణ్,కాసర్ల సత్యరాజు,బుచ్చి రాములు, నజీర్,వీరబాబు,అత్తాబ్ మహిమూద్,లక్ష్మీనారాయణ



అత్తర్,బాబురావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా బక్రీద్ పండుగ నిర్వహించాలి

**మునుగోడు, జూన్ 27 (మనం న్యూస్) :**
మైనార్టీ సోదరులు బక్రీద్ పండుగను శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు వాటిల్లకుండా జరుపుకోవాలని మునుగోడు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పోలీస్ స్టేషన్ లో ఈద్గా కమిటీ సభ్యులతో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, ఎంపీఓ సుమలత రెడ్డి తో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ మైనార్టీ సోదరులందరూ ఎంతో పవిత్రంగా ఆనందంగా జరుపుకావాలని మత పెద్దలకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.



# సిసి రోడ్డు పనులు, ప్రారంభించిన జెడ్పిటిసి

## సొంత ఖర్చులతో మోటార్ పంపు పైపులు ఇప్పించిన జడ్పిటిసి

**నాంపల్లి, జూన్ 28 (మనం న్యూస్ ) :**
నాంపల్లి మండలంలోని పాటిమీదిగూడెం,పగిడిపల్లి గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులను బుధవారం నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...సిసి రోడ్డు పనులు నాణ్యతతో కూడి ఉండాలని అన్నారు.అలాగే బండతిమ్మాపురం గ్రామంలో జడ్పిటిసి ఏవి రెడ్డి గారు తన సొంత ఖర్చులతో స్థానిక పజలకు నీటి సౌలభ్యం కొరకు మోటర్ సెట్టు పంపు, పైపులు ఇప్పించారు. వారి వెంట ఎంపిటిసి సరిత కిరణ్, మండల్ కోఆప్షన్ సభ్యులు ఎస్ కే అబ్బాస్ , బీఆర్ఎస్ నాయకులు గెల్వాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుండెబోయిన రాజమల్లు, వార్డు సభ్యులు కొత్తగూళ్ల నరసింహ, శ్రీశైలం, రామస్వామి, ఎల్ల రాములు ఊషయ్య,, నారయ్య, అంజయ్య, రవి, శ్రీను పర్వతాలు, చిన నరసింహం, పర్వతాలు, కోటి, సత్తయ్య, సా యి, నరేష్, ఎల్లయ్య, మల్లమ్మ, రెనుకమ్మ సర్పంచులు , ఎంపీటీసీలు నాయకులు గ్రామ కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులు కిరణ్, ఉన్నారు.





# పాత నేరస్తులపై నిరంతరం నిఘా ఉంటుంది : డీఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)

..లైసెన్స్ ఉండాలని తెలిపారు. అనంతరం సిఐ మాట్లాడుతూ..... అనుమతిలేని ప్రైవేటు చిట్‌ఫండ్ కంపెనీలలో చేరి కష్టపడిన సొమ్మును పోగొట్టుకోవద్దన్నారు. ఎలాంటి అత్యవసరమైన సమయంలోనైనా 100కు డయల్‌చేయాలని, సమాచారం అందించిన వారి పేరు వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు సైదులు, సతీష్‌వర్మ, కుశలవ, శంకర్, ట్రాఫిక్ ఎస్సై రవీందర్ నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 30 వేల ఆర్థిక సహాయం



**మాడుగులపల్లి, జూన్ 28(మనం న్యూస్) :** నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగుల పల్లి మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలో ఏమి రెడ్డి జయంత్ రెడ్డి గత పది రోజుల క్రితం అకస్మకంగా మరణించడం జరిగింది. వారికి ముగ్గురు సంతానం ముగ్గురు ఆడపిల్లలు కావడంతో ఆ నిరుపేద కుటుంబానికి గ్రామ యువకులు అందరూ కలిసి బుధవారం దశ దిశ కర్మ రోజున 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన వారు జూలకంటి జానారెడ్డి , జూలకంటి రాజేందర్ రెడ్డి , కుందూరు రమేష్ రెడ్డి , తదితరులు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యువకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాల సంఘం చైర్మన్లుగా ఏకగ్రీవ ఎన్నిక



**గుండాల, జూన్ 28(మనం న్యూస్) :** మండలంలోని సుద్దాల, బ్రాహ్మణపల్లి గ్రామాల పాల కేంద్రం సంఘములకు బుధవారం రోజున ఎన్నికలు నిర్వహించగా చైర్మన్లుగా డైరెక్టర్లుగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు సుద్దాల పాల సంఘం చైర్మన్ గా బండ మల్లేష్ బ్రాహ్మణపల్లి పాల సంఘం చైర్మన్ గా పబ్బా రమేష్ లతోపాటు డైరెక్టర్లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో గడ్డమీద పండరి సర్పంచ్ బండారు సంధ్య శ్రీనివాస్ మొగులాల్ కాసం నగేష్ బిక్షం కుమార్ మహోదయ వేణు రమేష్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**గుండాల, జూన్ 28(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దారాభిక్షం ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబానికి బుధవారం రోజున ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో 5000 రూపాయలు స్థానిక ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి 2500 రూపాయలు స్థానిక సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్ 50 కేజీల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్ గిరి కత్తుల శ్రీనివాస్ అన్నపర్తి బిక్షం మాదరవైన రామళ్ళు మల్లయ్య మురళి నల్ల యాదయ్య రమేష్ కిష్టయ్య రాజు పరశురాములు ఎల్లయ్య సైదులు పాల్గొన్నారు

# ఎరువుల లారీలు ఒక్కసారి రావడంతో తీవ్ర ఇబ్బంది



**సూర్యాపేట టౌన్ జూన్ 28 మనం న్యూస్‌:**

పాత మార్కెట్లో ఎరువుల దుకాణాలు ఉండటంతో ప్రస్తుతం వ్యవసాయానికి కావాల్సిన ఎరువులు లారీలలో రావడంతో పాటు, వాటిని తీసుకునే రైతులు సైతం ఆటోలు, ట్రాక్టర్లు దుకాణాల వద్దకు వస్తుండటం పాత వ్యవసాయ మార్కెట్‌లో కూరగాయాలు అమ్ముకునే వారికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, తమకు ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేయాలని విశ్వనాథ స్వామి గంజ్ కూరగాయల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు గుగులోతు కాల్‌రామ్ కోరారు. బుధవారం పాత మార్కెట్‌యార్డులో ఏర్పాటుచేసిన వ్యాపారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో 50 మంది హోల్ సేల్, 350 మంది రిటైల్ కూరగాయల వ్యాపారులు ప్రతినిత్యం మార్కెట్‌లో కూరగాయలను విక్రయించడం జరుగుతుందని, అదే విధంగా ఇతర ప్రాంతాల నుండి రైతులు తాము తెచ్చిన ఆకు కూరలు, కూరగాయలను ఇక్కడ విక్రయించడం జరుగుతుందని, సుమారు 400 మంది వ్యాపారులు మార్కెట్‌లో కూరగాయలను ప్రజలకు విక్రయిస్తు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. మార్కెట్ రోడ్డుపై విక్రయిస్తుండటం వలన ట్రాఫిక్ సమస్య వస్తున్నందున పాత మార్కెట్‌లోకి కూరగాయాలను తీసుకుని వచ్చి విక్రయిస్తున్నామని, యార్డులో ఎరువుల దుకాణాలు ఉండటంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తున్నాయని, ట్రాఫిక్ సైతం ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని, అదే కాకుండా ఎరువుల దుకణుదారులు ఇక్కడ వ్యాపారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారని అన్నారు. తమకు ప్రత్యేక మార్కెట్ యార్డును ఏర్పాటు చేసేంత వరకుసంఘం నిర్ణయంతీసుకున్న వ్యాపారులు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బంగారమ్మ, కౌన్సిలర్ వెంకన్న, లలిత, అబ్బాస్, రెడ్యానాయక్, సయ్యద్, కోటి తదితరులు పాల్గొన్నారు.

# గుత్తా సుఖేందర్‌రెడ్డినీ కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



**చింతపల్లి జూన్ 28(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్)కు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు పలువురు మాట్లాడుతూ....సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పని చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దేవరకొండ మాజీ మున్సిపల్ ఛైర్మన్ వడ్త్యే దేవేందర్ నేతృత్వంలో బీఆర్ఎస్‌లో పని చేయుటకు కృషిచేస్తామని హామీనిచ్చారు. కలిసిన వారిలో కాశగోని వెంకటయ్య, గొడుకొండ్ల మాజీ ఉప సర్పంచి అంకం మోహన్,అంకం సుగుణసాగర్, శ్రీనివాస్, ప్రవీణ్, జమ్ముల వెంకటయ్యగౌడ్, కృష్ణయ్య, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, పాలకూర్ల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నెలకోన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**తుంగతుర్తి జూన్ 28 మనం న్యూస్‌:**

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నెల కొన్న మౌళిక వసతులు, ఇతర సమస్యలను అధికారులు గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఎంపిపి గుండగాని కవిత అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యయలంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ...... స్థానిక సమస్యలపై వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, ఎంపిపి దృష్టికి తీసుకురావడంతో అక్కడే ఉన్న అధికారులకు గ్రామాలలో ఉన్న సమస్యలను నోట్ చేసుకుని వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బీంసింగ్, ఎంఈఓ లింగయ్య, వైస్ ఎంపిపి శ్రీశైలం, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**చింతపల్లి జూన్ 28(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) పట్టణానికి చెందిన స్వర్గీయ మాజీ కన్వీనర్ వూరె సోమయ్య జ్ఞాపకార్థం కుర్మేడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం కుమారుడు వూరె అనిల్ ధర్మపత్నీ ఆర్.దీపా (ఆధ్యాపకురాలు) అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.....నేటిసమాజంలో విద్యార్థుల దశ ఎంతో కీలకమైందన్నారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేయాలన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



**నడిగుడెం జూన్ 28 మనం న్యూస్‌:**

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ సాధనకై జూలై 3వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని, ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లం కొండ సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అర్హులైన వారందరికి ఇండ్ల స్థలాలతో పాటు డబుల్ బెడ్ రూములను నిర్మించి ఇవ్వాలని, గృహ లక్ష్మి పథకం కింద ఖాళీ స్థలం ఉన్నావారికి రూ. 3 నుండి రూ. 5 లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి సర్వే నిర్వహించి అర్హులైన అందరిని కలెక్టరేట్‌కు తీసుకువచ్చామని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఏక కాలంలో రూ. లక్షను రుణమాఫి చేయాలని, ఎరువులు, విత్తనాలు ఉచితంగా అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు కోట్ల శ్రీనివాస్, ఎస్కే లతీఫ్‌బాబు, సుధాకర్‌రెడ్డి, సైదాహుస్సేన్, అనీఫ్, బొడ్డు వెంకట్‌నారాయణ పాల్గొన్నారు.

# విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం



**తిరుమలగిరి జూన్ 28 మనం న్యూస్‌:** జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల 1984-85 బ్యాచ్‌కు చెందిన ఎస్కె యాకూబ్ అలీ కుటుంబానికి ఆనాటి తోటి విద్యార్థులు రూ. పదివేలను ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. జూన్ 12 తేదీన స్కూల్ బస్ డీ కొని యాకూబ్ అలీ మృతి చెందడంతో ఆనాటి సహ స్నేహితులు అందరు కలిసి ఆర్థిక సాయం అందజేసి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గబ్బెట మణికూమార్, కందుకూరి కాంతయ్య, సోమయ్య, ఎల్లయ్య, దీన్‌దయాళ్, అంజయ్య, చిలుక ఆశోక్, సరస్వతి, సత్యలక్ష్మి, పండరీ, శోభ, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా చూడాలి

## – ఎంపీపీ పార్వతికొండానాయక్

**మఠంపల్లి,జూన్28,మనంన్యూస్‌:**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ముడావత్ పార్వతికొండానాయక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.... అన్ని శాఖల అధికారులు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్త వ హించాలని, ముఖ్యంగా వచ్చేది వర్షకాలం కాబట్టి రైతులకు విత్తనాలు, ఎరువులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో రైతులకు రైతుబంధు, రైతుభీమా, గిరిజనులకు పోడుభూముల పట్టాలు ఈనెల 30న ఇస్తున్నందున గిరిజనుల తరుపున కృజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్ మన్యం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో జానకిరాములు, తహశీల్దార్ సాయి, ఎంఈవో చత్రునాయక్, ఏపీవో ఉమా, ఏపిఎం సౌజన్య, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహరాజు, జోజప్ప, గోవిందు, ఎంపీటీసీలు నర్సింహరావు, నాగిరెడ్డి, సైదాకుమారి కాశయ్య, సైదమ్మ, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి కోర్టు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సల్ సభ్యులుగా పూల్‌సింగ్‌నాయక్



**జాజిరెడ్డిగూడెం, జూన్28(మనం న్యూస్‌):** తుంగతుర్తి కోర్టు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సల్ సభ్యులుగా జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన రమావత్ పూల్‌సింగ్‌నాయక్‌ను నియమించారు. ఈసందర్భంగా ఆయనను తెలంగాణ స్టేట్ లీగలర్ సర్వీస్‌సెస్ అథారిటీ నియమించింది. పూల్‌సింగ్ నాయక్ మూడేళ్ల పాటు డిఫెన్స్ కౌన్సిల్‌గా పనిచేస్తారు. ఆనంతరం ఆయనను పలువురు అభినందించారు.

# పద్మశాలీల సంక్షేమం అభివృద్ధిని విస్మరించింది...

నేతన్నలకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలి...
బీసీ రుణాలలో పద్మశాలీల కుటుంబాలకు అవకాశం కల్పించాలి...
మనం ఐక్యంగా పోరాడి మన హక్కులను సాధించుకోవాలి...
– జిల్లా అధ్యక్షుడు చీరందాస్ ధనుంజయ



**భువనగిరి, జూన్ 28 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం నూతన జిల్లా అధ్యక్షునిగా తిరందాసు ధనుంజయను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పద్మశాలి సంఘం కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు రామ శ్రీనివాస్, బూర మల్లేశం జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పద్మశాలీల కుల దైవమైన మార్కండేయ స్వామికి,స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీరందాస్ ధనుంజయ మాట్లాడుతూ పద్మశాలీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి, రంగాల్లోఅత్యంత వెనుకబడి ఉన్నారని తెలంగాణ స్వరాష్ట్రలో ప్రభుత్వం పద్మశాలిల సంక్షేమం అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. త్వరలోనే జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్న పద్మశాలిల నేతన్నల సమస్యలపై జిల్లా పర్యటన చేపట్టనున్నట్లు తెలిపారు. నేతన్నలకు సిరిసిల్ల తరహాలో ప్రభుత్వం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వము కులవృత్తుల సంక్షేమానికి అందిస్తున్న ఫలాలు కొన్ని బీసీ కులాలకే పరిమితమయ్యాయని చేతివృత్తితో ఆధారపడి జీవిస్తున్న నేతన్న లకు ప్రభుత్వ సహాయం అందడం లేదని అన్నారు. ఇటీవల ప్రకటించిన బీసీ రుణాలలో పద్మశాలీల కుటుంబాలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వమైనా పద్మశాలీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ ఎన్నికల అనంతరం విస్మరించడం జరుగుతుందని, పద్మశాలీలు ఇప్పుడైనా మేల్కొని మన హక్కులను మన ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు.నా ఊపిరి ఉన్నంతవరకు సంఘానికి నేతన్నలకు అండగా ఉంటానని కుల బంధువులకు ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఏ ఆపద వచ్చినా జిల్లాలో చదువుకునే పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తారని కుల పెద్దల సాక్షిగా మాట ఇచ్చారు. జిల్లా సమస్యలను రాష్ట్ర కమిటీతో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు చుంచు నాగభూషణం, కార్యనిర్వాహక అధ్యక్షుడు తడక రమేష్, ఉపాధ్యక్షులు అల్లే బాల్ లింగం, అంకం మురళి, కైరంకొండ సుధీర్, ఖడ్గం వెంకటేష్, బేతి రాములు, ఐటిపాముల రవీందర్, పాశికంటీ లక్ష్మీనరసయ్య, ప్రధాన కార్యదర్శి రాపోల్ వీర మోహన్, కోశాధికారి బింగి రాములు, ఆర్గనైజ్ సర్ కార్యదర్శి చెట్టిప్రోలు శ్రీధర్, ప్రచార కార్యదర్శి గుజ్జా అశోక్, పదిమంది కార్యదర్శులు గడ్డం నరసింహ, పదిమంది సహాయ కార్యదర్శిలు, పదిమంది కార్యవర్గ సభ్యులు, పద్మశాలి సంఘం సభ్యులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు ధనుంజయను రాష్ట్ర కమిటీ సభ్యులను పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# బెట్టింగ్ లతో నష్టం..!

... ఇంటి నుంచి 8 నెలల క్రితం అదృశ్యమైన భర్త
... భార్య ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఖాకీలు
... ఆచూకి గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగింత



**మిర్యాలగూడ జూన్ 28 (మనం న్యూస్) :** ఆన్ లైన్ బెట్టింగ్ లతో నష్టపోయి బ్యాడ్ హ్యాబిట్స్ తోడై అప్పులు పెరిగి 8 నెలల క్రితం ఇంటి నుంచి అదృశ్యమైన ఓ భర్త ఆచూకిని టూటౌన్ పోలీసులు గుర్తించి బుధవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు.టూటౌన్ ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఏపీలోని గుంటూరు జిల్లా గామాలపాడుకు చెందిన సాంబయ్యకు నల్గొండ జిల్లా కేంద్రం నివాసి అనూష కు మూడేళ్ల క్రితం వివాహమైంది.ఈ నేపథ్యంలో వీరు మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట లో నివాసం ఉంటున్నారు.అనూష స్థానిక ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా పనిచేస్తోందన్నారు.సాంబయ్య రైస్ మిల్లులో ఆపరేటర్ గా పనిచేస్తున్నట్లు తెలిపారు.సాంబయ్య ఆన్ లైన్ బెట్టింగ్ లతో లక్షల్లో నష్టపోయినట్లు చెప్పారు. ఆర్థిక భారం పెరిగి గతేడాది నవంబర్ 1 వ తేదీన ఇంటి వద్దనే ఫోన్, డాక్యుమెంట్లను వదిలిపెట్టి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు.కాగా కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికిన అనంతరం ఈ ఏడాది జనవరిలో భార్య అనూష ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు.ఎట్టకేలకు అతనిని హైద్రాబాద్ లో ఉన్నట్లు గుర్తించి పట్టుకుని వచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.కాగా సరైన ఆధారాలు లేనప్పటికి శ్రమించి కేసును చేజ్ చేసిన ఎస్ఐ కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లను సీఐ నరసింహారావు అభినందించారు.

# మత సామరస్యాన్ని పాటించండిః సీఐ బీసన్న



**నాగార్జునసాగర్, జూన్ 28 (మనం న్యూస్)ః** నాగార్జునసాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బీసన్న హిందూ ముస్లిం మత పెద్దల సమావేశంలో మాట్లాడుతూ గురువారం 29వ తేదీన తొలి ఏకాదశి, బక్రీద్ రెండు పండుగలు ఒకటే రోజు రావడం వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మతసామరస్యం పాటించాలని ఇరువురికి సూచించడం జరిగిందని తెలిపారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయని తలచిన వారికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయపురి టౌన్ ఎస్సైసురేష్ పోలీస్ సిబ్బంది హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన శేపూరి రవీందర్



**చిట్యాల , జూన్ 28(మనం న్యూస్ ):** మందడి శేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్. చిట్యాల మున్సిపాలిటీ పదో వార్డుకు చెందిన మందడి శేఖర్ రెడ్డి(70) ( ఎక్స్ఆర్మీ సీఐ) బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో హైదరాబాద్ ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా చిట్యాలలో వారి నివాసంలో మందడి శేఖర్ రెడ్డి పార్థివ దేహానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు, మందడి జనార్దన్ రెడ్డి, నకిరేకల్ ఎస్సీ మోర్చా కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, మర్రి హరీష్ రెడ్డి, ఈదుల పవన్, సందీప్ గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## సజావుగా రామన్నపేట ప్రెస్ క్లబ్ ఎన్నికలు

**–అధ్యక్షులు గా లవణం ఉపేందర్**
**–ప్రధాన కార్యదర్శి గా బత్తుల గణేష్**





**భువనగిరి ప్రతినిధి, జూన్ 28(మనం న్యూస్):** రామన్నపేట ప్రెస్ క్లబ్ సమావేశం రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం లో గౌరవ అధ్యక్షులు తెలుసూరి మల్లేశం(కిరణాలు) అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశం అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులు రుద్రాల శ్రీరాములు (దిశ )లవణం చంద్రశేఖర్,కొండ మల్లేశం గౌడ్ (సుదినం) నూతన రామన్నపేట ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా లవణం ఉపేందర్ (ప్రజా జ్యోతి), ప్రధాన కార్యదర్శిగా బతుల గణేష్ (తీన్మార్), ఉపాధ్యక్షుడి గా జినుకల శ్రీనివాస్ (తెలంగాణ కేసరి), సహాయ కార్యదర్శిగా మద్దెగళ్ళ నర్సింహా (జనం సాక్షి), కోశాధికారి గా ముత్యాల రమేష్ (అక్షిత), కమిటీ సభ్యులుగా నాగటి యాదయ్య (నమస్తే), నడిగోటి నాగేష్ (ప్రజా జ్యోతి), రాజు తదితరులను ఏకగ్రీవంగా క్లబ్ సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి లవణం ఉపేందర్, బత్తుల గణేష్ లు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కమిటీ అభివృద్ధికి తోడ్పడతామని ఈ సందర్భంగా అన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి ఉపాధ్యక్షులుగా ఐటిపాముల రవీంద్ర



**వలిగొండ, జూన్ 28 (మనం న్యూస్):** భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి కార్యవర్గంలో జిల్లా ఉపాధ్యక్షులుగా వలిగొండ మండల కేంద్రానికి చెందిన ఐటిపాముల రవీంద్ర ను ఏకగ్రీవంగా ఎన్నిక చేస్తూ నియామక పత్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గ అధ్యక్షులు చిరందాసు ధనుంజయ నేత అందచేశారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి జిల్లా కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించినందుకు కుల అభివృద్ధికి, చేనేత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా గంజి నారాయణ, రాపోలు శ్రీనివాసులు ఎన్నికయ్యారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్




**సూర్యాపేట టౌన్ జూన్ 28 మనం న్యూస్ః** డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో క్రికెట్ మ్యాచ్ ను బుధవారం నిర్వహించినట్లు క్లబ్ ప్రెసిడెంట్ రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ హబ్‌గా సూర్యాపేట మారిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్‌ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి కళ్యాణ్, డాక్టర్లు రామ్మూర్తి, రమేష్‌చంద్ర, చంద్రశేఖర్, ఫణి, వెంకట్‌రెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో ఎంఈఓ కు వినతి

**ఆత్మకూరు(ఎం), జూన్ 28 (మనం న్యూస్):** ఎన్ ఎస్ యు ఐ స్టేట్ ప్రెసిడెంట్ వెంకట్ బల్మూర్,జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ పిలుపు మేరకు ప్రైవేట్ పాఠశాలల్లో రకరకాల ఫీజుల పేరుతో (యూనిఫార్మ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పేరు మీద ఇతర ఫీజులు) అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాహక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ కు ఎన్ ఎస్ యు ఐ అధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. అదే విధంగా కొంత మంది ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని, ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేయాలని, ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్ట్ టీచర్లను ఏర్పాటు చేయాలని, ఆత్మకూర్ యం మండలం పదవ తరగతి ఫలితాలు జిల్లాలో చివరి స్థానంలో ఉన్నదని, దానికి కారణాలు కొన్ని చోట్ల సబ్జెక్ట్ టీచర్స్ లేరు ఉన్న చోట కొంత మంది సిలబస్ పూర్తి చేయలేదని, వారి పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలగందుల మహేష్, ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు యాస సుభాష్,గడ్డం హరీష్, బొంగు హర్ష, కోరే మహేష్, దిగొజు భరత్, చేపూరి సాయి,ఉగ్గే ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# పశువులకు ప్రత్యామ్నాయ దాణాగా అజోల్లా వాడకం లాభదాయకం

**గరిడేపల్లి,జూన్28,మనంన్యూస్:** చేపలు, కోళ్ళు, పశువులకు ప్రత్యామ్నాయ దాణాగా అజోల్లా వాడకం లాభదాయకమని పాడి పరిశ్రమ, కోళ్ళు, చేపల పెంపకం రైతులు అజోల్లాను పెంచుకొని జీవాలకు ఆహారంగా ఇవ్వడం ద్వారా మేత ఖర్చును ఆదాచేసుకొని అధిక పాల దిగుబడి, కోళ్ళలో అధిక మాంసం పెద్ద గుడ్డు సైజ్, అధిక చేపల దిగుబడులను లాభాలను పొందవచ్చునని కేవికే ఇంఛార్జ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లవకుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని కేవికేలో రైతులకు నిర్వహించిన శిక్షణలో భాగంగా అజోల్లా పెంపకం, పశువులకు, కోళ్ళు, జీవాలకు, చేపలకు దాణాగా వాడకం వలన కలిగే లాభాల గురించి వివరించారు. పశు పోషణ, చేపల పెంపకంలో సాధారణంగా వాడే వరి తవుడు వేరు శేనగ చెక్క, పత్తిచెక్కల పిండి, మినరల్ మిక్చర్‌లతో పాటు అజోల్లాను దాణాగా అందించడం ద్వారా మాంసకృత్తులు విటమిన్లు, మినరల్స్ అంది పశువులు, కోళ్ళు, చేపలు ఇష్టంగా తిని బాగా పెరుగుతాయన్నారు. సమగ్ర వ్యవసాయం చేసే రైతులు అజోల్లాను చేపలకు మేతతో పాటు, కోళ్ళకు, పాడిగేదలకు, గొర్రెలకు, మేకలకు, కుందేళ్ళకు, వరిపొలంలో జీవన ఎరువుగా వాడుకోవడం ద్వారా కలుపు నివారణతో పాటు నత్రజని లభ్యత పెరిగి అధిక వరి దిగుబడితో లాభాదాయకంగా ఉంటుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా కేవికేలోని అజోల్లా తయారి విభాగాని రైతులు సందర్శించి ప్రాక్టికల్‌గా చూపించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు కిరణ్, ఆదర్శ్, నరేష్, రైతులు పాల్గొన్నారు.



# చిన్నారిని దీవించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేపూరి రవీందర్

**చిట్యాల, జూన్ 28(మనం న్యూస్):** బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు అంశల అనిల్ కుమార్ కుమార్తె లహిత్యా లక్ష్మి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్. పుట్టిన రోజు సందర్భంగా అంశల అనిల్ కుమార్తె ను ఆశీర్వదిస్తూ ఆయురారోగ్యాలతోటి నిండు నూరేళ్లు సంతోషంగా ఆరోగ్యంగా జీవించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్ నకిరేకల్ ఎస్సీ మోర్చా కన్వీనర్ కోరబోయిన లింగస్వామి సీనియర్ నాయకులు ఇమ్మడి విజయ్, రావుల వెంకన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

**జాజిరెడ్డిగూడెం, జూన్28(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం 9సంవత్సరాలలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కూర శంకర్‌ముదిరాజ్, మండల కోశాధికారి వేముల సత్తయ్య, యువమోర్చ నాయకులు చవ్వ సురేష్, జిన్న అశ్విన్‌ముదిరాజ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## మోటారు వైర్ల చోరీల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



**గరిడేపల్లి,జూన్28,మనంన్యూస్:** మండలంలో మోటారు వైర్ల దొంగతనాలు జరుగుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చాయని, మోటారు వైర్లు దొంగతనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని గరిడేపల్లి ఎస్ఐ వెంకట్‌రెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకర్లలతో మాట్లాడుతూ.... మండలంలోని పలు గ్రామాల్లో చాలామంది రైతులు మోటర్ వైర్లు తీగలు, చోరికి గురవుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని, మోటారు వైర్ల దొంగల ఆచూకి కొరకు పోలీసు సిబ్బంది వెతుకుతున్నారని, రైతులు కూడా మోటారు వైర్ల, తీగల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పొలాల వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, పరస్పరం రైతులు సహకరించుకోవాలని ఆయన కోరారు.

## ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో శేపూరి రవీందర్



**చిట్యాల, జూన్ 28(మనం న్యూస్):** నకిరేకల్ నియోజక వర్గం నార్కట్ పల్లి మండలం మాండ్ర గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పాల్గొని 9 సంవత్సరాల ప్రధాని మోడీ పరిపాలన విషయాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తరాల శ్రీను,జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు,పల్లెబాయిన రమేష్,వార్డు సభ్యులు ప్రజ్ఞాపురం లింగస్వామి, బూత్ అధ్యక్షులు పల్లేబాయిన రామలింగయ్య, జెరిపోతుల లింగస్వమి, మిరియాల ధనుంజయ, పన్న వాసుదేవుడు, జేరిపోతుల రమేష్, దళిత మూర్చ మండల ప్రధాకార్యదర్శి మెడి గణేష్, పల్లెబోయిన చిన రామలింగయ్య పాల్గొన్నారు.

## తాగునీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టణవాసులు

**సూర్యాపేట టౌన్ జూన్ 28 మనం న్యూస్:** గత మూడు రోజులుగా పట్టణంలో నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 30వ వార్డు కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంచినీరు సరఫరా చేయలేని నాయకులు గొప్పగా ఇటివల నీళ్ల పండుగను నిర్వహించారని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రజల సమస్యలను తీర్చడంలో పూర్తిగా విఫలంఅయ్యారని అన్నారు. ఈ సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో మంత్రి కలెక్టరేట్‌తో రివ్యూ మీటింగ్ చేపట్టిన తర్వాతకూడా ఇదే పరిస్థితి దాపురించిందని, ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజల నీటి కష్టాలను తొలగించాలని సంబంధిత అధికారులను కోరారు.

## సోమలక్ష్మి మృతికి నివాళులర్పించిన ఉప్పలయ్య

**నాగారం, జూన్28(మనం న్యూస్):** మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో పేరాల రామచంద్రయ్య భార్య పేరాల సోమలక్ష్మి మరణించడంతో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య సోమవారం ఆమె భౌతిఖాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్ మంచినీళ్ల మహేందర్, బీఆర్ఎస్ మండల నాయకులు శీల యాదగిరి, పేరాల యాదగిరి, కారుపోతుల శ్రీనివాస్, వెంకన్న, చిరంజీవి, సమ్మయ్య, అబ్బాస్, సందీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.